

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు 8


## కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి:

**- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**






**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు జిల్లా అధికారులు మరియు వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన క్షేత్రమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వికసిత భారత్ జాతీయ స్లోగన్ గా పేర్కొంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాజ్ భవన్‌ను ప్రజలకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో 'లోక్ భవన్'గా పేరు మార్చినట్లు గవర్నర్ తెలిపారు. విద్య అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొంటూ, విద్యా రంగంలో గుణాత్మక అభివృద్ధి సాధించి, జిల్లాలో ఉత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో వాటిని ఇంకా మెరుగ్గా నిర్వహించి మరింత ఎక్కువగా రక్తదాన కార్యక్రమాలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. జిల్లా పరిపాలన యంత్రాంగం పనితీరు ప్రశంసనీయంగా ఉందని, భవిష్యత్తులో ఎదురయ్యే కొత్త సవాళ్లకు నూతన పరిష్కారాలు కనుగొని ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా భౌగోళిక వివరాలు, చరిత్ర, ప్రసిద్ధ ఆలయాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, వివిధ శాఖల సంక్షేమ పథకాల అమలు గురించి గవర్నర్ కు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం గవర్నర్ కు గద్వాల చేనేత పట్టు చీర ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జ్ఞాపికను బహుకరించారు. పలువురు ప్రజాప్రతినిధులతోపాటు వివిధ రంగాల ప్రముఖులు గవర్నర్ కు వినతి పత్రాలు అందజేశారు. అంతకుముందు అలంపూర్ నుంచి కలెక్టరేట్ కు చేరుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా అధికార యంత్రాంగం, పలువురు ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గద్వాల బాల భవన్ చిన్నారులు స్వాగతం పలుకుతూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. ఇక్కడి ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను గవర్నర్ సందర్శించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు. ఇతర కార్యక్రమాల వివరాలను తెలుసుకొని నిర్వాహకులను ప్రశంసించారు. మెప్మా. సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లు పరిశీలించి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి వ్యాపారాల్లో రాణించడం అభినందనీయమన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ లో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం గురించి నిర్వాహకులు గవర్నర్ కు తెలియజేశారు. నషా ముక్త భారత్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన స్టాల్లు పరిశీలించారు. చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మగ్గం, రాట్నం పరిశీలించి చేనేత కార్మికుల పనితీరును ప్రశంసించారు. గద్వాల చీరల ప్రత్యేకత, ఇతర వివరాలను క్షుణ్ణంగా చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఆయా స్టాల్స్ నిర్వాహకులు గవర్నర్ కు గౌరవార్థం వివిధ హస్త కళా వస్తువులను బహుకరించారు. అనంతరం కలెక్టరేట్ గార్డెన్ లో గవర్నర్ మొక్కను నాటారు. చివరగా జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, గవర్నర్‌కు సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్, గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గవర్నర్‌కు ఏడీసీ మేజర్ అమన్ కుందూ, ఏడీసీ కాంతిలాల్ పటేల్, సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు, గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో అలివేలు, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి....

**- ఆ దిశగా అధికారులు కార్యాచరణ కొనసాగించాలి.....**

**- అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి.....**

**- నర్వ యాస్పరేషన్ బ్లాక్ లో విస్తృతంగా పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి స్వప్నాదేవి రెడ్డి....**





**నర్వ సూర్య న్యూస్:** ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా అధికారులు కార్యచరణను కొనసాగించాలని కేంద్ర ప్రభారీ అధికారి, స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ స్వప్నా దేవి రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లాకు వచ్చిన ఆమె మంగళవారం నర్వ మండలం లోని నర్వ యాస్పరేషన్ (బ్లాక్) పెద్ద కడుమూరు, నర్వ, రాయికోడ్ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో వసతులు, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, మహిళల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించారు. ముందుగా పెద్ద కడుమూరు గ్రామానికి చేరుకున్న కేంద్ర ప్రభారీ అధికారి అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో పిల్లల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సరస్వతీ మాత విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అక్కడే గ్రామానికి చెందిన గర్భిణీలకు చీర,గాజులు, పసుపు కుంకుమ పెట్టీ శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్వ మండలం యాస్పరేషన్ బ్లాక్ కింద 2023 లో ఎంపికైన తర్వాత అభివృద్ధి చెందింది అన్నారు. కానీ ఇంకా చాలా అభివృద్ధి చెందాలని, యాస్పిరేషన్ బ్లాక్ స్టేట్ ర్యాంకింగ్ లో మూడో స్థానం నుంచి మొదటి స్థానం చేరుకోవాలని ఆకాంక్షించారు. అయితే అందుకు ప్రజల సంపూర్ణ సహకారం అవసరం అని అన్నారు. గ్రామంలో వైద్య పరీక్షలు చేస్తున్నారా ?. మీ పిల్లలందరూ చదువుకుంటున్నారా ? ప్రతీ ఇంటికి తాగునీరు సరఫరా అవుతుందా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సంఖ్య, పాఠశాలలో వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. అదే ఆవరణ లోనే ఉన్న ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న డిజిటల్ క్లాస్ ను, ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ల్యాబ్ ను, ల్యాబ్ లో ఆధునాతన పరికరాలను, త్రీ డీ ప్రింటర్ ను ఆసక్తిగా పరిశీలించారు. పాఠశాలలో కొనసాగుతున్న బయో సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని పరిశీలించి, విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అదే గ్రామంలోని పల్లె దవాఖాన కు వెళ్లి గ్రామస్థులకు చేసే వివిధ రకాల వైద్య పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం నర్వ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను, రాయికోడ్ లోని మోడల్ అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో చిన్నారుల ఆట పాటలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలో ఆట వస్తువులను, కిచెన్ గార్డెన్ ను చూశారు. చివరగా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సంఖ్యా వివరాలు, పాఠశాలకు తాగునీటి సరఫరా అయ్యే ట్యాంక్ ను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డీఈఓ గోవిందరాజులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, పెద్ద కడుమూరు సర్పంచి గోవింద్, యాస్పరేషన్ బ్లాక్ సమన్వయ కర్త బాలాజీ, వ్యవసాయ శాఖ అధికారిని, సీడీ పీవో, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మక్తల్ పట్టణంలో మంత్రి సుడిగాలి పర్యటన



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక, యువజన సర్వీస్ ల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సుడిగాలి పర్యటన చేశారు. ఉదయమే బైక్ పై బయలుదేరి పట్టణంలోని పలు వార్డుల్లో ప్రతీ గల్లీతిరిగి సమస్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో చేపట్టవలసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు పలు అభివృద్ధి పనులపై అధికారులకు వివరించారు. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు. వార్డులో కలియదిరుగుతున్న మంత్రిని మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఆప్యాయంగా పలకరించారు. ప్రతి ఇంటిలో అందరిని పలకరించి వారి బాగోగుల గురించి మంత్రి శ్రీహరి అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో సమస్యలు తెలుసుకోవడానికి ఉదయాన్నే మంత్రి పర్యటించడం పట్ల పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే వార్డుల్లో పర్యటించడం జరిగిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి త్వరగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి వాకిటి శ్రీహరి వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, కోళ్ళ వెంకటేష్, బి.గణేష్ కుమార్, కావలి తాయప్ప, కట్ట వెంకటేష్, నూరొద్దీన్, ఉసాముద్దీన్, బి.శంషోద్దీన్, పూజ శివరాజ్, బోయ నరసింహ, ఫయాజ్, సాలంబిన్ ఉమర్ బస్రవి, గాయత్రి అనిల్ కుమార్, మున్సిపల్ ఏఈ నాగశివ, తదితరులున్నారు.

## రోడ్డుపై అస్వస్థతకు గురైన వృద్ధుడికి తక్షణ సహాయం

**- మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ : డాక్టర్ వినీత్ ఐ పి ఎస్**



**దామరగిద్ద సూర్య న్యూస్ :** కోస్గి పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మంగళవారం రోజు వెళ్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐ పి ఎస్ మానవత్వాని చాటుకున్నారు. దామరగిద్ద మండల ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న వృద్ధుడు అకస్మాత్తుగా కళ్ళు తిరిగి రోడ్డుపై పడిపోవడం గమనించిన ఎస్పీ వెంటనే తన వాహనాన్ని ఆపించి అక్కడ ఎటువంటి ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించిన ఎస్పీ తమ పోలీసు ఎస్కార్ట్ వాహనంలోనే ఆ వృద్ధుడిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో అవసరమైన చికిత్స అందేలా అధికారులకు సూచనలు ఇచ్చిన ఎస్పీ మానవత్వం, బాధ్యతా భావంతో వ్యవహరించి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. భద్రతా విధులతో పాటు ప్రజల ప్రాణ రక్షణే పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని మరోసారి చాటిచెప్పిన జిల్లా ఎస్పీ చర్యను స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించండి...
## అప్పుల్లో కూరుకుపోయిన పంచాయతీ కార్యదర్శులు..



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** రెండు సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీలో పాలకవర్గం లేకపోవడంతో నిధులు లేక సర్వస్వం పంచాయతీ కార్యదర్శు లే భారం మోసి అప్పులు చేసే గ్రామాల్లోనూ. పరిశుభ్రత క్రిమి కీటక పొదరు. బ్లీచింగ్ పౌడర్ డ్రైనేజీలు. చెత్త సేకరణలో డీజిల్. వీధి దీపాలు. పిడబ్ల్యూఎస్ మెయింటెనెన్స్. తదితర వంటికి గ్రామపంచాయతీ నిర్వహణ కు అప్పులు తో చేపట్టారు. ప్రభుత్వం సర్పంచులు లేకపోవడంతో పరిపాలన బాధ్యత ప్రత్యేక అధికారులకు ఏర్పాటుచేసిన భారం అంతా కార్యదర్శులపైనే పడింది అనడంలో సందేహం లేదు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిని బట్టి లక్ష నుంచి ఐదు లక్షల వరకు కార్యదర్శులు అప్పులు చేసి నిర్వణ చేపట్టడంతో నేడు తలకు మించిన భారంగా మారిందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పంచాయతీలో కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టడంతో మా పెండింగ్ బిల్లులు పంచాయతీలు పెట్టిన ఖర్చులు సొమ్మును వెంటనే చెల్లించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రెండు సంవత్సరాల నుంచి ప్రతి విషయంలో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించడంతో. నేడు గ్రామాల్లో సమస్యలు కొలికి లేకుండా నడుస్తున్నాయి. రాష్ట్రంలోని 12.733 గ్రామపంచాయతీ లోని దుస్థితి పై విధంగానే ఉన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి. పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో కార్యదర్శులకు నిర్వహణ భారంగా మారిందని వారు విమర్శిస్తున్నారు. మెటీరియల్. లైట్లు నీటి వసతులు. బ్లీచింగ్ పౌడర్. తదితర మెయింటినెన్స్ కు సంబంధించినవి ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్నికల భారంగా 2000 నుంచి 10000 వరకు ఖర్చుయినట్లు కార్యదర్శి పేర్కొన్నారు. ప్రతి పని

## పేట మార్కెట్ లో రైతన్నకు గౌరవం
## మార్కెట్ చైర్మన్ శివారెడ్డి
## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట మార్కెట్ యార్డులో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల నుండి రైతులు అధికంగా వచ్చి రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ సదాశివారెడ్డి మాట్లాడుతు రైతులకు ఈ మార్కెట్లో అత్యంత గౌరవం దక్కిందని అన్నారు.రైతుకు ఎలాంటి ఇబ్బందీ,నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కెట్ కార్యదర్శి ఆధ్వర్యంలో రైతులను శాలువలతో పూల మాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బికేస్ రాష్ట్ర నాయకులు వెంకోబా జిల్లా ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి మండల అధ్యక్షులు గంప శ్రీనివాస్ నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ బుడుగు లక్ష్మీనారాయణ రైతు సంఘం నాయకుడు జయపురం లక్ష్మీకాంత్ మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప మార్కెట్ డైరెక్టర్ తయారు హుస్సేన్ వ్యవసాయ మార్కెట్ గంజ్ అసోసియేషన్ అధ్యక్షులు సంగు మంగల్గి మార్కెట్ కమిటీ అధికారులు పళ్ళ బురుజు శాసనపల్లి అవంగాపురం పెద్ద జట్రం అప్పిరెడ్డిపల్లి తిప్రస్పల్లి మడిపల్లె దామరిగిద్ద మున్నాన్ పల్లి బాపనపల్లి క్యాతంపల్లి ఏ క్లాస్ పురం బైరంకొండ వల్లంపల్లి పగిడిమారి లక్ష్మీపూర్ జాజాపురం షేర్నపల్లి అప్పంపల్లి రైతులు పాల్గొన్నారు.

## రైతుని సన్మానించిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రియమైన గ్రామము అనే పాఠం లోని వివిధ చేతి వృత్తుల గురించి మరియు వారు చేసే పనుల గురించి నారాయణ పేట మరియు ఎక్లాస్ పూర్ గ్రామములో పర్యటించి చేతి వృత్తులు చేసే వారితో ఆ వస్తువులు ఎలా తయారు చేస్తారో ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది.అదే విధంగా జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లోకపల్లి లక్ష్మమ్మ దేవాలయం సమీపంలోని పొలంలో 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్న సంతోష్ నామాజీ అనే రైతుకు శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాయిలీల, ప్రిన్సిపాల్ బాలప్ప, అమీనా,హెచ్.నర్సింహా పాల్గొన్నారు.

## కొత్తపల్లి నూతన సర్పంచ్ నరసింహులను సన్మానించిన ధర్మజాగరణ సమితి నాయకులు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన ఆర్. నరసింహులు వాల్మీకిని ధర్మజాగరణ సమితి జిల్లా నాయకులు దొరోల్ల కృష్ణయ్య, బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో కొత్తపల్లిని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు విద్య, వైద్యం, పాఠశాలలు, దేవాలయాలు తదితర మౌలిక వసతులు అన్ని విధాల కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతానన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలన, సమగ్రాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, గ్రామ అభివృద్ధిలో యువకులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం..



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆ గ్రామ ప్రథమ పౌరుడు రవితేజ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం రోజు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి చేయాలని సర్పంచ్ కి సూచించారు.అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం కోసం తనవంతు కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచి రవి తేజను గెలిపించినందుకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అంతకుముందు ఈదమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు రుద్రసముద్ర%శీ% గ్రామంలో జరిగిన ఉర్సు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారి వెంబడి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆయా గ్రామాల నూతన వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికుడు కష్టజీవి మేస్త్రి రంగయ్య. చౌదర్పల్లి గ్రామ సర్పంచిని సన్మానించిన కార్మికులు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** శ్రామికుడు కష్టజీవి. కార్మికులతో పాటు పనులను చూసుకుంటూ తన గ్రామాన్ని ఎలాగైనా అభివృద్ధి గ్రామంగా మార్చాలని గ్రామ సర్పంచిగా గెలుపొందాలని కృషితో. నేడు చౌదరి పల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో పనులు చేస్తున్నటువంటి దేవరకద్ర కార్మికులు. వారిని మర్యాదపూర్వకంగా కలిసి గెలుపొందిన సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని గ్రామ రూపు రేఖలు మారుస్తానని ఎవరికి ఏ ఆపద వచ్చిన వెన్నంటు ఉంటానని ప్రతి ఒక్క కార్మికులు కూడా ఆర్థికంగా ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని కారుకొండ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దశరథ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కారుకొండలో జరిగిన రాజారావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఈ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులు అందరి పైన ఉంటుందని, అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియుటీఎస్ మండల అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, లక్ష్మయ్య, కారుకొండ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు క్రీడాజట్ల ఎంపిక



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పియు క్రీడా విభాగం అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ అథ్లెటిక్స్ పురుషుల విభాగంలో ఎంపికలను మంగళవారం నిర్వహించామని పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరై అథ్లెటిక్ ఈవెంట్స్ లో మంచి ప్రతిభ కనబరిచి పాలమూరు యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని అలాగే పాలమూరు యూనివర్సిటీలో ఉన్న క్రీడా మైదానాలను ప్రతినిత్యం ఉపయోగించుకుని క్రీడల్లో రాణించాలని అలాగే పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ట్రాక్ ఉండటంవల్ల క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నార్మ్స్ ప్రకారంగా ఎంపికైన క్రీడాకారులు జనవరి 12 నుంచి 16 వరకు 2026 నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కర్ణాటక బెంగళూరులో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు మరియు పి ర్ ఓ డాక్టర్ గాలన్న పాల్గొన్నారు. ఈ ఎంపికలను అథ్లెటిక్ డివైస్ లో కోచ్ సునీల్ కుమార్. యుగేందర్ ఫిజికల్ డైరెక్టర్, వెంకట్ రెడ్డి, వినీత్, జాంగిర్, హరి ప్రసాద్ మరియు బద్రిలు కోచ్ లు గా పాల్గొన్నారు.ఈ ఈ ఎంపికలు పాలమూరు యూనివర్సిటీ సింథటిక్ ట్రాక్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే 24. 12. 2025 నాడు అథ్లెటిక్స్ ఉమెన్స్ సెలక్షన్ ట్రయల్స్ మరియు 29. 12. 2025 నాడు ఉమెన్స్ క్రికెట్ టీం లో సెలక్షన్స్ ఉంటాయని ఈ పోటీల్లో పాల్గొనేవారు తమ తమ కళాశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ కార్డు తీసుకొని క్రీడల్లో పాలమూరు యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనాలని ఒక ప్రకటనలో పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ ఆశా వర్కర్ల ధర్నా



**నవాబుపేట్ సూర్య న్యూస్:** పాత పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ మండల ఆశా వర్కర్లు ధర్నాకు దిగారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు మండలంలోని అన్ని గ్రామాల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్ల మండల అధ్యక్షులు నిర్మల మాట్లాడుతూ... గ్రామాలలోని బాలింతలకు, గర్భిణీలకు, చిన్నపిల్లలకు, వృద్ధులకు అనేక రకాల వైద్య సేవలను అందిస్తున్నామని, కానీ ప్రభుత్వం మా సేవలను గుర్తించడం లేదని,గతంలో నిర్వహించిన వివిధ పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తానని వాగ్దానం చేసి నెరవేర్చలేదని,ప్రస్తుతం లెప్రసీ సర్వేలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని.కానీ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు లెప్రసీ సర్వేలను బహిష్కరిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మా పెండింగ్ బిల్లులను చెల్లిస్తేనే లెప్రసీ సర్వేలు నిర్వహిస్తామని ఆమె డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్ల 19డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల వైద్యాధికారి డా.శ్రావణ్ కుమార్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతి, శ్రీమతమ్మ, సుజాత, పద్మమ్మ, విజయ పాల్గొన్నారు.

## 25న రాచాలపల్లి బాబు దేవిదాస్ రావు పద్య కృతుల ఆవిష్కరణ మహోత్సవం

**పాలమూరు సూర్య న్యూస్:** రేపు జాతీయ సాహిత్య పరిషత్ పాలమూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాచలపల్లి బాబు దేవి దాసురావు పద్యఖుల ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ పాలమూరు జిల్లా శాఖ అధ్యక్షులు ఇరువింటి వెంకటేశ్వర శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మెట్టుగడ్డ జిల్లా గ్రంథాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే కార్యక్రమంలో రామచంద్ర ప్రభు కృతి ఆవిష్కరణ సమీక్షకులు అఖిలభారత సాహిత్య పరిషత్ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, జాతీయ సాహిత్య పరిషత్తు పాలమూరు శాఖ పూర్వ అధ్యక్షులు పొద్దుటూరు ఎల్లారెడ్డి, ప్రముఖ న్యాయవాది వి మనోహర్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ప్రముఖ కవయిత్రి పరిశోధకురాలు తంగేళ్ల శ్రీదేవి రెడ్డి కృతి సమీక్షకులుగా వ్యవహరించనున్నారని, ఆత్మీయ అతిథులుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత ప్రముఖ పద్య కవి కే బాలస్వామి, శతావధాని కీర్తి పురస్కార గ్రహీత చుక్కాయిపల్లి శ్రీదేవి, తెలంగాణ మహిళా సాహిత్య సంస్థ అధ్యక్షులు రావూరు వనజ, జాతీయ సాహిత్య పరిషత్తు పాలమూరు నగర శాఖ అధ్యక్షులు జి శాంతారెడ్డి సమన్వయం చేయనున్నారని తెలిపారు. కవులు, రచయితలు,సాహిత్య అభిమానులు, పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామస్తుల నమ్మకాన్ని నిలబెడతాం



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** గ్రామస్తులు తమపై ఉంచిన నమ్మకంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గ్రామ సర్పంచ్ సురేందర్ అన్నారు. గ్రామ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో వాడలలో రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్తు సరఫరా, ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం నుండి ఎక్కువమందికి చేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ను సన్మానించిన మండల గౌడ సంఘం.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోనీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సూరగౌని భారతి ఎల్లా గౌడ్ వెంకటాపూర్ సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా శ్రీరంగాపూర్ మండల గౌడ సంఘం సభ్యులు వారిని పూలమాలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు అల్వాల నర్సన్ గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు నీరు గంటి వెంకటేష్ గౌడ్, సురగౌని మధుసూదన్ గౌడ్, ఇట్టే వెంకటయ్య గౌడ్, మేఘనాథ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, నిరంజన్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, రాజా గౌడ్, గంగాధర్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గ్రామ అభివృద్ధికి కృషి
## నూతన సర్పంచ్ ప్రశాంతి కిరణ్



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఆత్మకూరు మండలం రేచింతల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ప్రశాంతి కిరణ్ అన్నారు. ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ,దేవాలయాల అభివృద్ధి, పాఠశాల నిర్మాణం, లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, మొదలగు వాటికి కృషి చేస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ గా నరేష్ యాదవ్, వార్డు మెంబర్లు, ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి గ్రామ కార్యదర్శి మన్యం గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో నూతన సర్పంచిగా గెలుపొందిన రంగారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఉప సర్పంచ్ గా అశోక్ , వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగింటి ఆడపడుచులకు ఇందిరమ్మ చీరల పంపిణీ గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని జీనుగరాల గ్రామంలో గ్రామ సర్పంచ్ కుమారి నాగమ్మ సాయిలు వారి ఆధ్వర్యంలో గెలిచిన వెంటనే మొట్టమొదటిగా తెలుగింటి ఆడపడుచులకు ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు గ్రామంలోని మహిళ సంఘాల గ్రూపులో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేశామని వారు తెలియజేశారు. అనంతరం వారు. మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని గ్రామంలోని వీధిలైట్లు. సిసి రోడ్లు .మరియు బస్సు సౌకర్యం. నూతన అంగన్వాడి భవనం. ఇలా ఎన్నో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు మాట ఇస్తూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్. నరహరి. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి రెడ్డి. వార్డు మెంబర్లు.. నాగన్న గొల్ల పుష్పలత. లక్ష్మీనారాయణ. గొల్ల కథలన్నా .భాగ్యమ్మ. గోవిందమ్మ .బి లక్ష్మి .వెంకటేష్. దాసు.మరియు మాజీ . సర్పంచ్ నాగరాజు. బాలకృష్ణ డిష్ రాజు రమేష్ శర్మ డీజే గుర్రప్ప పరశురాం మహేంద్ర. ఇలా తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**అలంపూర్ సూర్య న్యూస్ :** మంగళవారం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించి విఘ్నేశ్వర పూజ కూడా చేశారు. తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని, అమ్మవారికి విశిష్ట పూజలు అర్పించారు. వేద పండితులు ఆలయ మండపంలో గవర్నర్ కు పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, దేవాదాయ శాఖ కమిషనర్ డా. ఎస్. హరీష్,ఐ.ఏ.ఎస్. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,ఎస్పీ శ్రీనివాస రావు,అలంపూర్ శాసన సభ్యుడు విజయుడు,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్, గవర్నర్ ఏడీసీ మేజర్ అమన్ కుందూ,గవర్నర్ ఏడీసీ కాంతిలాల్ పటేల్,ఐ.పి.ఎస్, గవర్నర్ సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు,గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, డిఎస్పీ మొగలయ్య, పురావస్తు శాఖ ఇంజనీర్ కిశోర్ కుమార్ రెడ్డి,ఆర్డీవో అలివేలు, ఈ.ఓ దీప్తి,తహసీల్దార్ మంజుల, హార్టికల్చర్ అసిస్టెంట్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

### - ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి.



**సూర్య న్యూస్:** చిన్నంబావి మండల పరిధి లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, మంగళవారం రోజు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఒక పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్య చంద్రులు లేనిదే ధరణి లేదు. అదే విధంగా రైతు లేనిదే రాజ్యం లేదు అన్న మాట నూటికి, నూరు పాళ్ళు నిజం. రైతు లేని రాజ్యం ఎలా ఉంటుందో మనం ఒక్క క్షణం కూడా ఊహి%శీ%చుకోలేము. అందుకే లాల్ బహదూర్ శాస్త్రి ఆనాడే జై జవాన్, జై కిసాన్ అనే నినాదాన్ని ఇచ్చారు. దేశానికి జవాన్ ఎంత ముఖ్యమో, కిసాన్ కూడా అంతే ముఖ్యం. దేశానికి ఇద్దరు రెండు కళ్ళలాంటి వారు. ఏ ఒక్క కన్ను లేక పోయినా చూపు మసక బారుతుంది. రెండు కళ్ళు లేక పోతే ప్రపంచమే చీకటి మయం అవుతుంది. నాగలి పట్టిన రైతన్న చేతులు అలసి పోయి ఆగిపోతే అప్పుడు ప్రపంచానికంత ఆకలి బాధ అంటే ఏమిటో తెలుస్తుంది. దేశాభివృద్ధికి మేధావులు ఎంత అవసరమో, ప్రతి ఒక్కరి ఆకలి తీర్చడానికి రైతు కూడా అంతే అవసరం. ఈనాడు మనం అది సాధించాం ఇది సాధించాం అని నాగరికత లో ఎంత ముందుకు వెళ్లినా రైతన్న పట్టే నాగలి లేనిదే ఏ పని జరగదు. రైతు లేనిదే ఒక్కపూట గడవదు. ఇది జగమెరిగిన నగ్న సత్యం. ఎండనక, వాననక, రెక్కలు ముక్కలు చేసుకుని కుటుంబమంతా రేయింబవళ్ళు కష్టపడుతున్న ఆ రైతన్నల కష్టాలను ఈ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మరోసారి వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## ఆశల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ధర్నా



**అమరచింత, సూర్య న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ ముందు తిప్పడంపల్లి పిహెచ్సి సంబంధించిన ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం డిఎంఆర్ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. . ఈ సందర్భంగా 24 డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తిప్పడం పల్లి మెడికల్ ఆఫీసర్ ఫయాజ్ కు సమర్పించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు %= చీ% రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న లెప్రసీ డబ్బులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పల్స్ పోలియో డబ్బులు, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు, నేటికీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని ఆశలకి 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్టు ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలని నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ప్రభుత్వాన్ని నడిరోడ్డుపై నిలేస్తామని ఆయన హెచ్చరించారు. ఆశాల సమస్యలను పరిష్కరించకుంటే ఈనెల 27న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 27 లోపు ఆశాల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం స్పందించాలని లేదంటే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం కొనసాగుతుందని హెచ్చరించారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆశా వర్కర్లకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ జిల్లా నాయకురాలు శాంతమ్మ, సత్యమ్మ, నవనీత, పుష్పలత, పుష్పమ్మా, గోపాలమ్మ, నిర్మల, పద్మ, ఈశ్వరమ్మ, సుధా,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళిక అత్యాచారం హత్య ఘటన నిందితులందరిని అరెస్టు చేయాలి

### - కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఎస్పీకి వినతి

**పాలమూరు సూర్య న్యూస్:** మూసాపేట మండలం వేముల గ్రామానికి చెందిన దళిత మహిళ ప్రవళిక అత్యాచారం, హత్య, ఘటనలో పాల్గొన్న నిందితులందరిని అరెస్ట్ చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరు విజయేంద్ర బోయి, ఎస్పీ జానకిను కలసి వినతిపత్రం ఇచ్చారు. ప్రవళిక అత్య జరిగి వారం గడుస్తున్న నిందితులని ఎందుకు అరెస్టు చేయలేదని, ప్రవళిక హత్య కేసు నమోదు చేయలేదని,కేసు పక్కదారి పట్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పోలీసులపై ఒత్తిడి తెచ్చి, విచారణ జరగకుండా, కాంగ్రెస్ కార్యకర్తను రక్షించేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తాగిన మైకంలో దళిత మహిళ ప్రవళికను గ్యాంగ్ రేప్ చేస్తే, ఒక్కరే చేశారని పోలీసులు ప్రకటించడం సరైనది కాదని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ రాకముందే ఒక్కడినే ఎలా అరెస్ట్ చేస్తారని, ప్రవళికను కావాలని చంపలేదు,కావున హత్య కేసు పెట్టనీకి రాదని పోలీసులు వితండవాదం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సెకండ్ ఎఫ్ఐఆర్ చేసి, 103, సెక్షన్ ఆడ్ చేసి, నిందితులందరినీ అరెస్టు చేసే వరకు ఆందోళన చేస్తామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్స్, కంచిమి లక్ష్మణ్, ఆది రవీంద్రబాబు, బాలయ్య, మోహన్లాల్, జి చంద్రశేఖర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఏం మాణిక్య రాజు, ఏం కురుమయ్య, అంబేద్కర్ కళాబాన్ పరిరక్షణ కమిటీ జిల్లా చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ శ్రీనివాస్,జై భీమ్ యువసేన జిల్లా అధ్యక్షులు కాలే నరేందర్, కెవిపిఎస్ టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, నాయకులు శ్రీను, మహిళా విభాగం నాయకురాలు శ్రీవల్లి, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

**చట్టబద్ధమైన హెచ్చరిక**

ఇందుమూలముగా సమస్త ప్రజానికి నా క్లైంట్ అగు కుంబం కృష్ణయ్య తండ్రి సత్తయ్య ఇంటి అడ్రస్ 18-79, బాదేపల్లి, జడ్చర్ల మండలం గారి తరపున జారీ చేయు ప్రకటన ఏమనగా నా క్లైంటు నాగసాల శివారు సర్వే నెం. 3/సి/అ/1 లో ఏడు గుంటల భూమి దస్తావేజు 1489/2025 ద్వారా కొనుగోలు చేసి ఉన్నారు. ఇట్టి భూమికి హద్దులు, తూ : ఇతరుల భూమి పడమర : నాగర్‌కర్నూల్ రోడ్డు, ఉత్తర : రోడ్డు దక్షిణ : ఇతరుల రైస్ మిల్లు మధ్యల గల భూమి యందు ఎవ్వరికైనా హక్కులు, ఆక్షేపణ, అభ్యంతరాలు ఉన్నచో 5 రోజులలో తగు దస్తావేజులతో మా ఆఫీస్‌లో సంప్రదించగలరు. అదేవిధంగా అనవసరపు ఆరోపణలు, అవరోధాలు, అక్రమణాలకు పాల్పడాలని తలంచిన వారు నా క్లైంట్ తీసుకొను చట్టపరమైన చర్యలకు భాద్యులగుదురు

**సయ్యద సాజిదున్నిసా**
అడ్వకేట్
H.No. 1-4-22/3/a/1, Near Kavitha Nursing Home
Rajendra Nagar, Mahabubnagar - Cell: 9848459269

## నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం నిర్లక్ష్యం చేయకూడదు. ఎమ్మెల్యే.మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే నటన నివారణ పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణ శివారు ఒశ్యాతండాలో ఏర్పాటు చేసిన గొర్రెల, మేకలలల్లో నట్టల నివారణ మందుల కంపెనీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు జిల్లా మొత్తంలో 11 లక్షల 35వేలగొర్రెలు మేకలు ఉన్నాయని వీటికి మందులు పంపిణీ చేయడానికి జిల్లా వ్యాప్తంగా 265 ఆవాస ప్రాంతాలలో 33 టీంలను ఏర్పాటు చేసి మందులు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 20 లక్షల 40వేల ఖర్చుతో మూడు రకాల మందులను జీవాలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గొర్రెలకు నట్టల నివారణ మందును తాగించారు. గత ప్రభుత్వం యాదవుల అభివృద్ధి పేరున అందిన కాడికి దోచుకుని ఈ యాదవ సోదరులకు తీరని నష్టం చేకూర్చిందన్నారు. గొర్రెల పంపిణీ పథకం చేపట్టి అమాయక యాదవ సోదరుల పైన అందిన కాడికి దోచుకున్నారని ఆయన ఆరోపించారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో యాదవుల అభివృద్ధి కోసం పలు రకాల కార్యక్రమాలు చేపట్టిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం నూతన సర్పంచ్ సుచిత్రమ్మ



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని తిప్పడం పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నుకోబడిన దిండి సుచిత్రమా అన్నారు. ప్రమాణస్వీకారం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాసేవలో ఇదివరకు ఎంపీటీసీగా విధులు నిర్వహించారని ప్రజా సమస్యల గురించి తెలిసిన వ్యక్తిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ మాకం రాములు, ప్రభాకర్ రెడ్డి, లోకా రెడ్డి ,రాందాస్ ,బంగ్లా శ్రీనివాస్, బుచ్చారెడ్డి, రామచంద్రయ్య,ప్రహ్లాద్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతు నాయక్ కు ఘనంగా సన్మానం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మండలంలోని ఎన్మన్ గండ్ల ఉప సర్పంచ్ గా ఎన్నికైన హన్మంతు నాయక్ కును ఎంఈఓ నాగ్యా నాయక్, జిహెచ్ఎం దశరథ నాయక్, పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య, పిఆర్టియుటిఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కృష్ణయ్య, మల్లికార్జున రాజు, మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

## గ్రామస్తుల సహకారం మరువలేనిది



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** గ్రామస్తుల సహకారం మరువలేనిదని ఆత్మకూరు మండలం మేడపల్లి నూతన గ్రామ సర్పంచ్ గా ప్రమాణం చేసిన చంద్రాయుడు తెలిపారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలో బెడపల్లి గ్రామం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను అందరూ గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రధానంగా రోడ్డు నిర్మించడం విద్యుత్తును సమస్యను పరిష్కరించడం గ్రామంలోని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గా దొరబాబు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారం చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం



**పాలమూరు సూర్య న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహబూబ్నగర్ , హన్వాడ మండలాల సర్పంచులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు సమిష్టి కృషితో 60 గ్రామాలకు గాను 40 గ్రామాల సర్పంచులు గెలుచుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలే అత్యధిక మందిని సర్పంచులు గెలిచేందుకు తోడ్పడ్డాయ న్నారు. సర్పంచులుగా గెలిచిన వారిలో పీజీ, ఎంబీఏ, డిగ్రీ ఉన్నత చదువులతోపాటు, 70 ఏళ్ల పైబడిన వారు, తక్కువ వయసు ఉన్న మహిళలు గెలుపొందడం అభినందనీయమన్నారు. అత్యున్నత సేవలు అందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, రాష్ట్రపతి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ పరిపాలన అభివృద్ధి అంశాలపై జనవరి మొదటి వారంలో సర్పంచులకు శిక్షణ ఇస్తామని, తమ వంతు అన్ని రకాలుగా సహకారం అందిస్తానని, పార్టీ నాయకులు అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో అద్భుత ఫలితాలు తీసుకువచ్చేందుకు తోడ్పడాలని తెలిపారు. డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు పండుగ వాతావరణం లో జరిగాయని, ప్రజా గెలుపుగా వర్ణించారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళ ఎందుకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల సర్పంచులు తమ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. గ్రామ పేదలు ప్రజలకు సహాయం అందించే గురుతర బాధ్యత సర్పంచ్ల పై ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామాలు స్వయం సమృద్ధిగా ఎదగాలని కలలుగన్న మహాత్మా గాంధీ ఆశయాలతో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగాచేందుకు బిజెపి కుట్ర పన్నుతుందని, ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు ప్రజలు యువత పోరాడాలని కోరారు. సభ అనంతరం గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపి మెమొంటోలు అందజేసి , టవాళ్లు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లు నరసింహారెడ్డి, బెక్కరి అనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,నాయకులు సిరాజ్ కాద్రి, సురేందర్ రెడ్డి, జహీర్ అక్టర్, రాములు యాదవ్, చంద్ర కుమార్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు వసంత, బెనహర్, ఫయాజ్, అజ్మత్ అలీ, రియాజుద్దీన్ మైత్రి యాదయ్య, సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# వస్తువుల వారంటీ గ్యారంటీ లపై అవగాహన తప్పనిసరి




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ మహిళా కళాశాలలో మంగళవారం జరిగిన వినియోగదారుల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి. బాల లింగయ్య కన్వీనర్ వినియోగదారుల సమాచార కేంద్రం కలెక్టరేట్ మహబూబ్నగర్ హాజరై ప్రసంగించారు. విద్యార్థినులకు వినియోగదారులు ఎలా ఉండాలి ఆన్లైన్ ద్వారా వినియోగదారుల సమస్యలకు పరిష్కారాన్ని పొందడానికి 1915 అనే నంబర్కు కాల్ చేసి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు చెందిన పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా కూడా సత్వర న్యాయాన్ని పొందవచ్చు అని సూచించారు. జిల్లాలోని వినియోగదారుల కమిషన్ రాష్ట్రస్థాయిలోని వినియోగదారుల కమిషన్ జాతీయ స్థాయిలో జాతీయ కమిషన్ ద్వారా ఈ నష్టపరిహారాన్ని పొందవచ్చు అని సూచించారు .ముఖ్యంగా వస్తువుల యొక్క కొనుగోలు మరియు లోపాలు వీటిని సరిదిద్దాలంటే అందరం సమిష్టిగా కృషి చేయాలి. వినియోగదారులు సమిష్టిగా సంఘాలుగా ఏర్పడి సత్వర న్యాయాన్ని పొందాలని సూచించారు. ప్రతి వ్యక్తి పుట్టినప్పటినుంచి చనిపోయే వరకు వినియోగదారుడే వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా కల్పించిన హక్కులను పొందుతూ వినియోగ విపణిలో వినియోగదారు రారాజుగా ఉండాలని సూచించడం జరిగింది. మరియు వస్తువు తయారీ తేదీలను చూసుకుని వస్తువులను కొనుగోలు చేయాలని గ్యారెంటీ వారంటీ ల గురించి ముందుగానే తెలుసుకొని వస్తువులు ఎంపిక చేసుకొని కొనుగోలు చేయాలని చెప్పి సూచించారు. వస్తువులను ఎమ్మార్పీ రేట్లకే కొనాలని అధిక జీఎస్టీ ఇంతకుముందు ఉన్న దానికంటే ప్రభుత్వం తగ్గించడం జరిగింది దాన్ని సరిచూసుకొని వినియోగదారులు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సంవత్సరం థీం అయిన" డిజిటల్ పద్ధతి ద్వారా సత్వర, సత్ఫలిత న్యాయాన్ని పొందాలి" అనే నినాదాన్ని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల విడుదల చేసింది. జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు వినియోగదారులను చైతన్య పరచటానికి ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమాచార కేంద్రం, కన్వీనర్ పీ.బాల లింగయ్య తెలిపారు. ప్రిన్సిపల్ గారు అమీనా మేడం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ముఖ్యంగా ఈ విషయాల పట్ల అవగాహన పెంచుకొని నిజజీవితంలో వారు మోసపోకుండా ఉత్తమ వినియోగదారులుగా రాణించాలని సూచించారు. ఈ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు పోస్టర్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు ప్రిన్సిపాల్ అమీనా మేడం వైస్ ప్రిన్సిపాల్ అనురాధ కామర్స్ విభాగాధిపతి మధుసూదన్ శర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వాసంతి, కిషోర్ కుమార్, నరసింహారావు ఈ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లాలో 2.20 కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం**

**- నల్ల చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే వనపర్తి జిల్లాలో 2.20కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జిల్లా మత్స్యకార సహకార సంఘాల నాయకులతో కలిసి నల్లచెరువులో లక్ష చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే వనపర్తి జిల్లాలో 2.20కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. నల్ల చెరువులో ఈరోజు లక్ష చేప పిల్లలను విడుదల చేసి, జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. చేపల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం:కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేయడం కోసమే ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మొత్తం రెండు కోట్ల 20 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వింగ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి తో కలిసి ప్రారంభించారు. పోలీస్ 11,అంజి 11 జట్ల మధ్య మ్యాచ్ ను ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ కొంతసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జిల్లా మత్స్యశాఖ డి డి ఖదీర్ అహ్మద్, ఏడి లక్ష్మప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మత్స్యకార సహకార సంఘాల నాయకులు కృష్ణయ్య, లక్ష్మయ్య, చంద్రమౌళి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య,చుక్క రాజు, కిరణ్, మైనార్టీ నాయకులు రహీం, సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు ఉన్నారు.

## జిల్లా సైన్స్ ఫేర్ లో శివ శివాని స్కూల్ విద్యార్థులకు పథకాల పంట



**రాజోలి సూర్య న్యూస్:** ఈ నెల 22 నుండి 23 వరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్సెఫేర్ లో శాంతినగర్ శివ శివాని విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. జూనియర్ విభాగంలో గ్రీన్ రైజ్ ఫ్యూచర్ జోన్ ప్రదర్శనకు గాను జిల్లా మొదటి స్థానం, చిత్రలేఖనంలో వికసిత భారత్ 2047 లో ప్రతిభ చూపి జిల్లాలో మొదటి స్థానం దక్కించుకోగా సీనియర్ విభాగంలో 360 డిగ్రీస్ సేఫ్టీ అస్యూరెన్స్ మోడల్ ను ప్రదర్శించి జిల్లా లో రెండవ బహుమతిని కైవసం చేసుకున్నారు. గద్వాల్ MLA బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ MLA విజయుడు, జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరిగింది. ప్రతిభ చూపిన విద్యార్థులను శివశివాని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## భౌతిక శాస్త్రంలో విష్ణుమూర్తికి మొట్ట మొదటి పీహెచ్ డి అవార్డు



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** మంగళ వారం పరిపాలన భవనములో పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్. శ్రీనివాస్ పాలమూరు విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రం లో విద్యార్థి విష్ణుమూర్తి కి పీహెచ్డీ అవార్డు ప్రధానం చేశారు. పాలమూరు యూనివర్సిటీలో భౌతిక శాస్త్రం విభాగం యందు డాక్టర్ అంకం భాస్కర్ పర్యవేక్షణలో అల్యూమినియం, నికెల్ మరియు కోబాల్ట్ డోపింగ్ ప్రభావం జింక్ ఆక్సైడ్ నానోకణాల ఎక్స్-రే డిఫ్రాక్షన్ పీక్ ప్రొఫైల్ విశ్లేషణ, నిర్మాణ, ఆకృతి, ఆప్టికల్, మాగ్నెటిక్ లక్షణాలు మరియు యాంటీబాక్టీరియల్ క్రియాశీలతపై సమగ్ర అధ్యయనం అనే అంశం పై పరిశోధక విద్యార్థి జిక్కి విష్ణుమూర్తి పీహెచ్డీ వైవా -వోస్ ను దిగ్విజయంగా పూర్తి చేశారు మరియు పై హెచ్డీ .అవార్డును పొందారు. వైవా -వోస్ కు ఎక్సటర్నల్ ఎగ్జామినర్ గా ప్రొఫెసర్ టీ శ్రీకాంత్ గారు జెఎన్టియు వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈయన స్వస్థలము బేక్కేమ్ తల్లిదండ్రులు లక్ష్మీ దేవమ్మ ప్రభాకర.(రిటైర్డ్ టీచర్) ఒకటి నుంచి 10వ తరగతి వరకు జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ బిఖ్యంలో, ఇంటర్ సివి రామన్ వనపర్తి లో, డిగ్రీ, పీజీ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో పూర్తి చేశారు. నెట్టులో అర్హత సాధించడం ద్వారా 2021 సంవత్సరంలో పాలమూరు యూనివర్సిటీలో ఫిజిక్స్ విభాగం నుండి పిహెచ్డి అడ్మిషన్ పొందారు.2014 లో సి ఎస్ ఐ ఆర్ ,నెట్-పాస్ అయ్యరు. ప్రస్తుతం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వనపర్తిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. పాలమూరు యూనివర్సిటీ నుండి అత్యధిక ఇంపాక్ట్ ఫ్యాక్టర్ గల క్యూ1 జర్నల్ ఆఫ్ అలైస్ అండ్ కాంపౌండ్స్ లో పరిశోధన పత్రం ప్రచురితమయ్యింది. పలు అంతర్జాతీయ జర్నలిస్టులో పరిశోధనా ఫలితాలు ముద్రితమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,పాలమూరు యూనివర్సిటీలో ఫిజిక్స్ విభాగంలో మొట్టమొదటి పీహెచ్డీ పొందిన విష్ణు మూర్తి ని అభినందిస్తూ, వాతావరణంలో గల హానికర బ్యాక్టీరియాను చంపడానికి అల్యూమినియం, నికెల్, కోబాల్ట్ ల మిశ్రమాలను జింక్ ఆక్సైడ్‌తో డోపింగ్ చెయ్యడం ద్వారా జింక్ ఆక్సైడ్ నానో పార్టికల్స్ యొక్క చర్యాశీలత పెరిగి బ్యాక్టీరియాలను ప్రభావంతంగా చంపి, ఆరోగ్యకరమైన మానవాళి మనుగడకు ఉపయోగపడతయాని అన్నారు. కార్యక్రమంలో ఇంటర్నల్ ఎగ్జామినర్‌గా డాక్టర్ కె ప్రవీణ ,డీన్ ఫ్యాకల్టీ అఫ్ సైన్స్ ప్రొఫెసర్ జయపాల్ రెడ్డి ,విభాగాధిపతి డాక్టర్ అంకం భాస్కర్, అధ్యాపకులు డాక్టర్ వి. శ్రీనివాస్ గారు, చెన్నయ్య ,రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీ ఎన్నిక



**లింగాల, సూర్య న్యూస్:** తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) లింగాల మండల నూతన కమిటీ అధ్యక్షులుగా నరసింహులు ప్రధాన కార్యదర్శిగా బాలు అజయ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ మహిళా ఉపాధ్యక్షులు కవితా రాణి, కోశాధికారి సురేష్ లను ఎన్నుకున్నారు.ఉపాధ్యాయ సమస్యలపై అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ సీటీఈ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత సాధించాడం తప్పనిసరి చేసిందని వాపోయారు.ఇపుడు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి నిర్వహిస్తున్న ఈ టెట్ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని అన్నారు. సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గ్రామాల పునరావాసం పారదర్శకంగా పూర్తి చేయాలి.

### - నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.




**అచ్చంపేట సూర్య న్యూస్ :** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశానికి తలమానికంగా నిలుస్తోందని, దాని ప్రత్యేకతను కాపాడుకుంటూనే టైగర్ రిజర్వ్ పరిధిలోని తరలింపు గ్రామాల పునరావాసం, పునర్నిర్మాణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అటవీ, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు.నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాలపునరావాస%-%పునర్నివాస ప్రక్రియపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర పాల్గొన్నారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని కొల్లంపెంట, సర్లపల్లి, కుడిచింతల బైలు, తాటిగుండల పెంట గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల తరలింపు ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎన్‌టీసీఏ, (ఎన్ టి సి) నిబంధనల ప్రకారం కాలపరిమితిలో, పారదర్శకంగా జరగాలని, గ్రామాల పునరావాసం నిమిత్తం అచ్చంపేట డివిజన్, లింగాల్ మండలంలోని బాచారం రిజర్వ్ ఫారెస్ట్‌లో 1501.88 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇన్-ప్రిన్సిపల్ (స్టేజ్%-××%) అనుమతి లభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అనుమతితో పునరావాస కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి మార్గం సుగమమైందన్నారు. పునరావాసం అంటే కేవలం ఇళ్ల నిర్మాణమే కాకుండా సంపూర్ణ జీవన వ్యవస్థ ఏర్పాటు చేయాలని, పునరావాస ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 160 మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన 15 లక్షల రూపాయల పరిహారానికి సంబంధించి జాయింట్ బ్యాంకు ఖాతాలు వెంటనే తెరవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమిని రెవెన్యూ పట్టాలతో అందించనున్నట్లు, ఆ భూమి విక్రయానికి 10 సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.సార్లపల్లి సర్పంచ్ రాములు గ్రామ ప్రజలకు సంబంధించిన వివిధ అంశాల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్జీవో ఇమ్రాన్ సిద్ధికి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు. 6

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



**మహబూబ్ నగర్ సూర్య ప్రతినిధి:** క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా ఈరోజు మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి, మరియు డాక్టర్ సామ్యేల్ కి, డాక్టర్ జె. రాంమోహన్ కి కేక్ తినిపించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ అందరికీ శాంతి, సౌఖ్యం, సోదరభావం నింపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, డాక్టర్ సామ్యేల్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, సిజె బెనహర్, అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాషెద్ ఖాన్ పాల్గొన్నారు.

# కార్యకర్తలఐక్యతకు నిదర్శనమే సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- అభివృద్ధిని చూసి కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలు
- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్
- సర్పంచ్ లకు ఘనంగా సన్మానం



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాబలం, కార్యకర్తల ఐక్యత, నాయకత్వ సమన్వయానికి నిదర్శనమే సర్పంచ్ ఎన్నికల్లో సాధించిన ఘన విజయమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్ ల అభినందన సన్మానసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్, హన్వాడ మండలాల్లోని 60 సర్పంచ్ స్థానాలకు 40 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ విజయం సాధించడం ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని అన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య ఉన్న ఐక్యతనని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కష్టపడ్డారని, వారందరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించడంతో అధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నట్లు అన్నారు. సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణాస్వేకారం సందర్భంగా. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. కాంగ్రెస్ పట్ల నమ్మకంతో ప్రజలు గెలిపించినట్లు తెలిపారు. ఈ గెలుపు ప్రజలు అందించిన గొలుపు అని అన్నారు. ఇంత ప్రజాస్వామికంగా ఎన్నికలు ఎప్పుడూ జరగలేదన్నారు. గత పదేళ్లలో ఏ విధంగా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీదే విజయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత , నాయకులు వినోదక్కుమార్, చంద్రకుమార్ గౌడ్, జహీర్ అఖ్తర్, ఎం.సురేందర్ రెడ్డి, బెక్కరి మధుసుధన్ రెడ్డి, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, ఆనంద్ కుమార్ గౌడ్ ,లింగం నాయక్ అజ్మత్ అలీ, ఫయాజ్, ఆవేజ్, కృష్ణయ్య, నాగరాజు, మహేందర్, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, మైత్రి యాదయ్య, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పేరుతో ప్రజలను బికారి చేసిన కేసీఆర్

- పాలమూరు అభివృద్ధి చేసిన చంద్రబాబును విమర్శించడం తగదు
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు



**పాలమూరు సూర్య న్యూస్:** ధరణి పేరుతో పేదలు, దళితులు భూములను ఆక్రమించిన కేసీఆర్ ప్రజలను బికారి చేశారని టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు అన్నారు. నీళ్ల నియామకాలు పేరుతో పబ్బం గడుపు కోవడం తప్ప కెసిఆర్ తెలంగాణకు, పాలమూరుకు చేసింది ఏమీ లేదన్నారు. మంగళవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని టిడిపి నాయకులు చంద్రశేఖర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ వల్లనే పాలమూరు నాశనం అయిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యం కోసం 100 పడకల ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. టిడిపి పరిపాలన కాలంలో ఎం.పీగా గెలిచిన కెసిఆర్ చంద్రబాబు నాయుడు ఆశీర్వాదం పొంది, పరిపాలనపై పొగిడి నేడు విమర్శించడం తగదు అన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలన హైదరాబాదు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తమ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రజలకు చేసిన మోసాన్ని బయట పెడతామని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి,రాములు, తిరుపతయ్య, సాయన్న, వెంకటయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, యాదయ్య, అంజన్ కుమార్ పాల్గొన్నారు.

## వేసవి లో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలి
## సర్వసభ్య సమావేశంలో సి.ఈ. బాలస్వామి .



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్** : నారాయణపేట జిల్లా కేంద్రంలో సిఎల్ఆర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేసవిలో విద్యుత్ పరంగా ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం ఈ సమవేశం ఏర్పాటు చేసినట్లు ఆయన అధికారుల తో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేసవి భారీ నుండి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కావాల్సిన వనరులు ఏవిధంగా సమకూర్చుకోవాలని సంబంధిత విద్యుత్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఓం అండ్ ఎమ్ స్టాఫ్ గ్రామాల్లో వుంది శాతం విద్యుత్ బిల్లులు వసూలయ్యే విధంగా పని చేయాలని సి.ఈ. సూచించారు. గ్రామాల్లో వేసవి కాలంలో వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సి.ఈ. సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఈ. డి. నవీన్ కుమార్, డి.ఈ. బి.ఎల్. నర్సింహ రావు, డిఈటి జితేందర్, ఏ.డి. , ఏ.ఏ.ఓ. లు ఏఈ మహేష్ గౌడ్, లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులతో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు




**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శ్రీవాణి హై స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతు యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తు పాఠశాల విద్యార్థులు వివిధ సూక్తులపక్కాలతో పుర వీదులగుండా ర్యాలీ నిర్వహించారు. రైతు లేనిదే రాజ్యం లేదు అంటూ రైతన్న రేపటి రోజు నీదన్న, రైతు వెళ్ళు మట్టిలోకి వెళితేనే మన చేతి వేళ్ళు మన నోటిలోకి అన్నముద్దలు వెళ్తాయి అని తెలిపారు.దేశానికి అన్నం పెట్టె రైతు మురికి బట్టలు, మట్టి చేతులు వీటిని చూసి రైతును తక్కువ అంచనా వేయకు. ఆ మట్టి చేతులె నీ పొట్ట నింపే అమృత హస్తాలు అని మరవకు అని రైతు యొక్క ప్రాముఖ్యత ని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీవాణి హై స్కూల్ ప్రిన్సిపాల్ వినీతమ్మ. కరెస్పాండంట్ పూర్ణిమ వెంకటేశ్వరా శర్మ.ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల పై దాడులు చేస్తే సహించేది లేదు
## బి పేటలో బంగ్లాదేశ్ దిష్టిబొ మ్మ దహనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** : ప్రపంచ దేశాల్లో ఉన్న హిందువులపై దాడులు చేస్తే సహించేది లేదని విశ్వహిం దూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు హెచ్చరించారు. బంగ్లాదేశ్ లో హిందూ యువకుడు దీప్ దాస్ ను కొంతమంది అకారణంగా హత్య చేసి కిరాతకతంగా లాక్కెళ్ళి చెట్టుకి వేలాడదీసి నిప్పంటించి న ఘటనను తీవ్రంగా ఖండిస్తు మంగళ వారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిల భారత విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో (జస్టిస్ ఫర్ బంగ్లాదేశ్ హిందూస్) అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టి సత్యనారాయణ చౌరస్తాలో బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందువుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరిం చారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనను పరిగణలోకి తీసు కొని హిందువులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సత్య యాదవ్, సురేఖ రాంబాబు, ఉమాదేవి, కడేచుర్ రజిత, డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, స్వాతి, కన్న శివకుమార్, భీమ్ చంద ర్ గౌడ్, మురళి భట్టడ్, మనోహర్ ప్రసాద్ గౌడ్, గందె చంద్రకాంత్, శిరీష చెన్నారెడ్డి, పోషల్ వినోద్, సత్య రఘుపాల్, ప్రవీణ్ , కాకర్ల భీమయ్య, మిర్చి వెంకటయ్య, చంద్రశేఖర్, పోషల్ సంతోష్, సంపంగి కృష్ణ, రఘువీర్ యాదవ్, చంద్రశేఖర్, శ్రావణ్, చరణ్ రెడ్డి, నరేష్, బొంబాయి బాలాజీ, ఆకాష్, అన్వేష్ పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**రేవల్లి సూర్య న్యూస్:** మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి తులసి పాల్గొని గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వర్షాకాలం, శీతాకాలం తర్వాత జీవాలలో అంతర్గత పరాన్నజీవుల నట్టల ఉదిరిత ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల జవాలు నిరసించి ప్రాణాపాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు. జీవాల పెంపకందారులు ప్రతి మూడు నెలలకొకసారి తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేసిన నాణ్యమైన మందులను మండలంలోని జీవాలన్నింటికి ఉచితంగా పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టప్ప రాజయ్య తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ టౌన్, సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు. గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని మంచిగా ఉపయోగించుకోని గ్రామల అభివృద్ధికి కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరుణ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం, గ్రామాల అభివృద్ధి కి పూర్తి స్థాయిలో సర్పంచ్ లు పని చేయాలని ఆశిస్తున్నాను. వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లు తో గ్రామాల్లో నూతన శకం మొదలైంది అని పేర్కొన్నారు.
60 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. మరి అప్పుడు ఓటు చోరీ అయ్యిందా.. బీజేపీ మూడవ సారి అధికారంలోకి వస్తే.. ఓటు చోరీ అంటున్నారు. బిహార్ ఎన్నికల ఫలితాలతో ప్రజలు ఎవరి పై విశ్వాసం ఉంచారో అందరికి తెలుసు. దేశవ్యాప్తంగా అర్బన్ ప్రాంతాల్లో లేని ఓట్లను జాబితాల్లో సృష్టించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా సవరణ చేస్తే.. తప్పుబట్టారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ.. జీ రామ్ జీ బిల్లు ను కేంద్రం చట్ట సవరణ చేసింది. ఇంకా గొప్పగా పేదలకు పని కల్పించాలని కేంద్రం సంకల్పం. గ్రామాల్లో వ్యవసాయ పనులు ఉన్నప్పుడూ.. నాట్లు, కోతల సమయంలో 60 రోజులు హాలీ డే ఇవ్వడం. రైతులకు కూలీల కొరత లేకుండా తీసుకున్న నిర్ణయం. గతంలో వంద రోజులు పని కల్పిస్తే.. ప్రస్తుతం 125 రోజులకు పని రోజులు పెంచడం జరిగింది. ఉపాధి హామీ పథకం లో కూడ గతంలో పెద్ద రాజకీయం నడిచేది. కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంది. రాజకీయంగా పతనమైన వారందరూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను ఉపయోగించుకుంటున్నారు. కేసీఆర్ మరోసారి పాలమూరు ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతున్నారు. పాలమూరు జిల్లాకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి లేదు. పదేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయలేదు అని విమర్శించారు.

## ఆశాలకు పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు కుష్టు వ్యాధి సర్వే అప్పగించవద్దు

### - పి హెచ్ సి లా ముందు ఆశల ధర్నా



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నా ఆశల కుష్టు వ్యాధి సర్వే బిల్లులు వెంటనే చెల్లించాలని ఆశా యూనియన్ జిల్లా అద్యక్షులు బాలమణి మిస్కిన్ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో బాగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పట్టణ పి హెచ్ సీ ముందు మంగళవారం రోజు జరిగిన ధర్నాలో ఆమే ప్రసంగించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే కుష్టు వ్యాధి సర్వేఅప్పగించాలన్నారు.పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల బిల్లులు ఇవ్వాలన్నారు ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న ఆశలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు..కేంద్ర ప్రభుత్వం పెంచిన పారితోషికాలు రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా అమలు చేయాలన్నారు ఎ ఎన్ ఎం జి ఎన్ ఎం ట్రైనీంగ్పూర్తి చేసినా ఆశలకు ప్రమోషన్ లు కల్పించాలి కాంగ్రెస్ ఎన్నికల మెనుపెస్టోలో పేరుకొన్న విధంగా ఆశలకు కనీస వేతనం 18 వేలు అమలు చేయాలి గాథంలో 15 రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీనీ అమలు చేయాలన్నారు.ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబర్ 27న కలెక్టరేట్ ధర్నా చేస్తామన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం డాక్టర్ రాజ్ కుమార్ కు అందజేశారు.

# మీ సొమ్ము మీ హక్కు...తిరిగి పొందవచ్చు

### - ఇంఛార్జి కలెక్టర్ గంగ్వార్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** క్లైమ్ కానీ మి సొమ్ము మి హక్కు అని దానిని తిరిగి పొందవచ్చని నారాయణపేట జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మంగళవారం క్లైమ్ చేసుకొని ఆస్తుల పరిస్కరం కోసం మూడు నెలల "మీ సొమ్ము. మీ హక్కు "నినాదంతో జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో లీడ్ బ్యాంక్ ఆఫీసు ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిదిగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్ ఆర్బిఐ అసిస్టెంట్ జనరల్ .మేనేజర్ రెహమాన్ , ఎస్బిఐ రీజనల్ సిఎం సత్యప్రకాష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్ ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ క్లెయిమ్ చెయ్యని పొదుపు ఖాతాలను ఏ విదంగా తిరిగి స్వంత యజమానులు పొందవచ్చో తెలిపారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లా అధికారులను, పురప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా శాఖలు, పౌరుల తమ క్లైమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు, సులభంగా పొందేలా ముక్యంగా ఎక్కువ మొత్తంలో గవర్నమెంట్ ఖాతాలు ఉన్నందున వాటిని సెటిల్ చేయడం కొరకు బాంకులు తగు విదంగా పనిచేయాలని కోరారు. అదేవిదంగా జిల్లా అదికారులను తమ ఖాతాలు త్వరగా బాంకుల్లో సంప్రదించి సెటిల్ చేసుకోని నిదులు లభ్యత చేసుకోవాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమం చాలా ముక్యమైనదని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగించికోవాలని అన్నారు. రెహమాన్ మాట్లాడుతూ ఎక్కువ సంక్యలో క్లెయిమ్ చేసిన బ్యాంకులకు ఆర్బిఐ ప్రత్యక ప్రోత్సాహకాలు ప్రకటించి నదని ఈ అవకాశాన్ని బాంకులు సద్వినియో గించికోవాలని కోరారు. నిరర్ధిక ఆస్తులకు సంబందించిన అసలైన వారసులు, అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులు, ఇతర సంస్థలను సంప్రదించి ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిభిరంలో పాల్గొన్న బ్యాంకు లు ఎస్బిఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, యూనియ న్ బ్యాంక్, కనర బ్యాంక్ మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ స్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగధ రులకు సేవలు అందించారు. అర్హులైన క్లెయిమ్ దారులకు సెటిల్మెంట్ పత్రాలను పంపిణీ చేశారు. సిఎం సత్య ప్రకాశ్ పంచాయత్ సక్రియటరీస్ ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ అక్కౌంట్స్ సెంటిల్మెంట్ కోసం తమ బ్రాంచ్ లు ప్రేత్యేక శ్రద్ద తీసుకుంటున్నాయని తెలియజేశారు. ఈ సమావేశంలో నాబార్డ్ డి డి ఎం షణ్ముఖ చారి, ఎస్బిఐ సివిల్ లైన్స్ చీఫ్ మేనేజర్ జేమ్స్ డేవిడ్, ఎస్బిఐ నారాయణపేట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ప్రదీప్, ఎస్బిఐ మక్తల్ చీఫ్ మేనేజర్ ప్రసన్న కుమార్, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ హిమానషు,డి పి ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్ వేతనాల కోసం పీ హెచ్ సి ముందు ధర్నా

### - ఆశల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు డిమాండ్



**మదనపురం సూర్య:** వనపర్తి జిల్లా మదనపూర్ మండల హాస్పిటల్ ముందు ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పిక్సుడు వేతనం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా 24 డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తిప్పడం పల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని రెడ్డి గారికి ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా జిల్లా కార్యదర్శి మండ్ల రాజు మాట్లాడుతూలి పెండింగ్లో ఉన్న లెప్రసీ డబ్బులని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పల్స్ పోలియో డబ్బులు, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు, నేటికీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని ఆశలకి 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్టు ఆశలకి 18,000 ఫిక్స్ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలని నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ప్రభుత్వాన్ని నడిరోడ్డుపై నిలేస్తామని హెచ్చరించారు. ఆశాల సమస్యలను పరిష్కరించకుంటే ఈనెల 27న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 27 లోపు ఆశాల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గారు అధికార యంత్రాంగం స్పందించాలని లేదంటే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం కొనసాగుతుందని హెచ్చరించారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆశా వర్కర్లకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు ఆశా వర్కర్స్ అధ్యక్షురాలు పి అనసూయ నాయకురాలు మౌలాన్ బి సుజాత చెన్నమ్మ గౌరమ్మ శారద శైలజ బుచ్చమ్మ స్వాతి కావేరి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలంపాడును ఆదర్శవంతమైన గ్రామం గా తీర్చిదిద్దాం

### నూతన సర్పంచ్ పాలక మండలి సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి





**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు ఆర్ & ఆర్ సెంటర్ నందు నూతన సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకట్రాంరెడ్డి సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకి గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ వెంకట్రామిరెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.సర్పంచ్ కి ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు.అదేవిధంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ధరూర్, బూరెడ్డి పల్లి, ఓబులోనిపల్లి,సర్పంచులను ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం కోసం సహాయ సహకారాలు అందించిన నాయకులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం అభివృద్ధి కోసం ర్యాలంపాడు గ్రామం త్యాగం ఎప్పటికీ మరవలేనిది మీరు త్యాగం చేయడం వల్ల గద్వాల నియోజకవర్గం రైతాంగం నీళ్లు విద్యుత్తు రావడం జరిగింది. ఆర్%డ%ఆర్ సెంటర్ లో ఇండ్ల నిర్మాణానికి ఇప్పటికీ 256 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. అదేవిధంగా త్వరలో విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు మంజూరు చేసే విధంగా కృషి చేస్తాను ఏ విధంగా గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించారు గ్రామంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.గ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడు మీపై ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించడం జరిగింది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉన్న గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.భవిష్యత్తులో మీ గ్రామానికి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కృష్ణ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి సర్పంచులు డి.ఆర్.విజయ్ కుమార్, విజేయులు, శంకరమ్మ, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సత్యం రెడ్డి, సురేందర్ రెడ్డి, డి.వై రామన్న, భీమ్ రెడ్డి, రంగస్వామి, శ్రీరాములు, నాగన్న, జానార్దన్ రెడ్డి, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు బైకు ఢీకొని తీవ్ర గాయాలు




**చిన్నంబావి, సూర్య న్యూస్ :** చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామ సమీపంలో వెలగొండ గ్రామానికి చెందిన శ్రీకాంత్ (28)అనే వ్యక్తి ముందు వెళ్తున్న కారును వెనక నుండి బైక్ తో ఢీకొన్న ఘటనలో బైక్ పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని హుటాహుటిన వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించామని అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి నరేందర్ పైలట్ రాఘవేంద్ర తెలియజేశారు.

## సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లను సన్మానించిన బీజేపి గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షుడు




**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన రాజోలి గ్రామ పంచాయితీ సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఖాషయ శాలువా కప్పి సన్మానించారు పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు కొత్తగా ఎన్నికైన పంచాయితి పాలకవర్గం గ్రామన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్ళాలని వారిని కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో బీజేపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమయ స్ఫూర్తి ప్రదర్శించిన 108 అంబులెన్స్ సిబ్బంది, ఇంటి వద్దే గర్భిణీనికి సురక్షిత ప్రసవం



**రేవల్లి సూర్య న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే 108 అంబులెన్స్ సిబ్బంది మరోసారి తమ మానవత్వాన్ని, సమయస్ఫూర్తిని చాటుకున్నారు. ఆసుపత్రికి వెళ్లే లోపే ప్రసవ వేదన ఎక్కువ కావడంతో, అంబులెన్స్ సిబ్బంది గర్భిణికి ఇంటి వద్దే సురక్షితంగా ప్రసవం చేసి తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన శివలీల (24) అనే గర్భిణికి సోమవారం రాత్రి ఒక్కసారిగా ప్రసవ వేదన మొదలైంది. కుటుంబ సభ్యులు వెంటనే 108 కి సమాచారం అందించగా, రేవల్లి అంబులెన్స్ అక్కడికి చేరుకుంది. పరిస్థితి విషమంగా ఉండటంతో, అంబులెన్స్ ఈఎంటి రిజ్వాన్, పైలట్ లోకేష్ సమయస్ఫూర్తితో వ్యవహరించి గర్భిణికి ఇంటి వద్దే సాధారణ ప్రసవం చేశారు. శివలీల మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం మెరుగైన చికిత్స కోసం తల్లిని, శిశువును వనపర్తి మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు వెల్లడించడంతో, అత్యవసర సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన ఈఎంటి రిజ్వాన్‌ను, పైలట్ లోకేష్‌ను కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి జిల్లా ఈఎంఈ మహబూబ్, ప్రోగ్రాం మేనేజర్ రవి సిబ్బందుల పనితీరును ప్రత్యేకంగా అభినందించారు.

## వార్డులను పరిశీలించిన సర్పంచ్



**కోడేరు, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో మంగళవారం పలు వార్డులను సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ మరియు విండో మాజీ ప్రెసిడెంట్ జమ్మల బుచ్చారెడ్డి పరిశీలించారు. గ్రామంలోని ఒక వార్డులో నీరు మల్లుకొని బురద మయంగా ఉండడంతో ప్రజల ఇబ్బందులను వారు గుర్తించారు. గ్రామంలో ఎక్కడెక్కడ సిసి రోడ్లు, డ్రైనేజీలు లేవో అలాంటి వాటిని తొందర్లోనే గుర్తిస్తామన్నారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు వేయించాలని కొలతలు తీసుకున్నారు. అదేవిధంగా బాలయ్య ఇంటి దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను వేరే చోటికి మార్చాలని గ్రామస్తులు సూచించారు. ఏ వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, వార్డ్ మెంబర్ ఆంజనేయులు, మాజీ డైరెక్టర్ లు గండు అర్జునయ్య, నరహరి గౌడ్, రైతు వేదిక ఉపాధ్యక్షులు పాండయ్య, శ్రీనివాసులు, రామ్ రెడ్డి, రామస్వామి, భీమ్ రెడ్డి, సర్పంచ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శివరాములు



**వంగూరు సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శివరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్లు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు కొనసాగించాలని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే డబ్బులను చెల్లించాలని అధికారులకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందనివిమర్శించారు. దీన్నిబట్టి ప్రభుత్వానికి ఆశా వర్కర్ల పైన ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు గత మూడు సంవత్సరాలుగా లెప్రసీ సర్వే చేసిన డబ్బులు ఇవ్వకుండా తాత్సారం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తూ పెండింగ్ లో ఉన్న లెప్రసీ డబ్బులను చెల్లించాలన్నారు. లేనిచో ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు మహేశ్వరి మండల కమిటీ సభ్యులు ధనమ్మ ఉమాదేవి వసంత మాధవి జ్యోతి భాగ్యమ్మ సుజాత పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం తీసేస్తున్న బిజెపి గవర్నమెంట్ మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గం.

### - ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ.




**అచ్చంపేట సూర్య న్యూస్:** మహాత్మా గాంధీ ఉపాధి పథకం పథకాన్ని కేంద్ర ప్రభుత్వం లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమని తాలూకా అధ్యక్షులు మహబూబ్వాలి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెల్లో ఉపాధి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలు ఎందరో వాళ్ళందరి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నోట్లో మట్టి కొడుతుందని. ప్రభుత్వం మహాత్మా గాంధీ దేశం కొరకు ఎన్నో త్యాగాలు చేసి ఉప్పు సత్యాగ్రహం, పెద్ద ఎత్తున ధర్నాలు, పెద్ద ఎత్తున రాస్తారోకోలు, దేశం మొత్తం కదిలించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన నాయకుడు మహాత్మా గాంధీ అని అన్నారు. అలాంటి మహాత్మా గాంధీ గారి పేరును లేకుండా చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, కేంద్రంలో ఎంపీలు బిజెపి ప్రభుత్వంలో ఎక్కువ శాతం ఉన్నారని వాళ్ళిష్టానుసారంగా చట్టాలు తీసేయడం, కొత్త చట్టాలు తేవడం, దేశాన్ని సర్వనాశనం చేస్తున్న బిజెపి ప్రభుత్వం ఇవాళమహాత్మా గాంధీ గారి వారసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఉద్యమాన్ని ఉధృతంగా చేద్దాం అని ఈ ఉద్యమాన్ని మహాత్మా గాంధీ గారి పేరును యధావిధిగా వరకు కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని తీసివేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఉద్యమం ఉధృతం చేస్తామని, ఉద్యమాన్ని ఆపకూడదని, బిజెపి పార్టీ దుర్మార్గమైన ఆలోచనతోటి మహాత్మా గాంధీ గారి పేరును తొలగించడానికి తీవ్రంగా ఖండించారు.మా పెద్ద ఏఐసీసీ పిలుపుమేరకు 22వ తారీఖు న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగిందని, వారి సూచన మేరకు కచ్చితంగా రాబోయే రోజుల్లో ఐ ఎన్ టి యు సి కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, బిజెపి ప్రభుత్వం రాబోయే రోజుల్లో వంద నోటు 500 నోటు ఈ నోట్ల మీద కూడా గాంధీ ఫోటో లేకుండా చేసేందుకు కుట్ర పండుతున్నారని,కాబట్టి మహాత్మా గాంధీ గారిని కలలుగన్న ఆశయాలు పున ప్రారంభించాలి మహాత్మా గాంధీ గారి పేరును పున: ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని విజయవంతంగా నడిపిస్తామన్నారు. బిజెపి గవర్నమెంట్ దిగివచ్చి మహాత్మా గాంధీ గారి పేరును పున ప్రారంభించేంతవరకు మా పోరాటం ఆగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గౌస్ బాష, టౌన్ ఉపాధ్యక్షులు మౌలానా, బల్మూరు మండల అధ్యక్షులు చందు నాయక్, మండల అధ్యక్షులు రామచంద్రయ్య శ్రీ రామ్ నాయక్,వెంకటేష్, రఘు, మహేష్, రాజు, స్వామి గౌడ్, రాములు, భాస్కర్, తదితరులు ఉన్నారు.

## ఉన్నత విద్యాభ్యాం చేసి- ఊరిబాగు కోసం కదిలారు

**లింగాల, మేజర్ న్యూస్:** ఉన్నతమైన విద్యాభ్యాసం చేసిన విద్యావంతులు ఉన్నతమైన ఆశయంతో ఊరి బాగు కోసం కదలి రావడం ఆదర్శనీయం. ఐదవ తరగతి నుండి 10 వరకు అదేవిదంగా ఇంటర్, డిగ్రీ,పీజీ,బీటెక్ తో పాటు ఉపాధ్యాయ శిక్షణ పొందిన చదువుకున్నవాళ్లు గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ బరి లో నిలిచి ప్రజల ఆశీర్వాదంతో గ్రామ ప్రథమ పౌరులుగా ఎన్నికయ్యారు. మండలంలో 23 గ్రామపంచాయతీలో 20 మంది చదువుకున్నవాళ్ళు ఉండగా ముగ్గురు మాత్రం ఏమాత్రం చదువు కొనని వాళ్ళు సర్పంచులుగా ఎన్నికయ్యారు. యువత రాజకీయాల్లోకి వచ్చినపుడే గ్రామాలు పురోగతి సాధ్యమని నాణుడిని నిజం చేసే దిశగా విద్యావంతులైన యువత తొలి అడుగులు వేశారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన త్యాగరాజ నాయి బ్రాహ్మణ సంఘం.



**పెద్దకొత్తపల్లి: సూర్య న్యూస్:** మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన త్యాగరాజ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యుడు కల్వకోలు శ్రీనివాసులు తండ్రి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పెద్దకొత్తపల్లి త్యాగరాజ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కల్వకోల్‌కు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎలాంటి ఆపద వచ్చినా సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సంఘం తరఫున రూ.5,000/- ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, సంఘ సభ్యులను కేవలం సభ్యులుగా కాకుండా కుటుంబ సభ్యులుగా భావించడం తమ సంప్రదాయమని, కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే సంఘం లక్ష్యమని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో సంఘం ముందుండి ఆదుకోవడం ద్వారా మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తోందని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నిరంజన్, ఉపాధ్యక్షుడు శ్రీను అసలు, గౌరవ సలహాదారు కే. లింగం, సోషల్ మీడియా అధ్యక్షుడు కే. హుస్సేన్, శేఖర్, నిరంజన్, సత్యనారి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలన.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం పరిశీలించారు. నాణ్యతగా, త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయలని గుత్తేదారునికి సూచించారు. ఆయన వెంట కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షాన్ వాజ్ ఖాన్, నాయకులు వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించిన ఘనుడు పీవీ... మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి...




**మక్తల్ సూర్య న్యూస్ :** భారతదేశంలో ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించి, పరుగులు పెట్టించిన ఘనుడు దివంగత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అని రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక, యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు పీవీ ప్రధానిగా భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దేశంలో ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించి, పరుగులు పెట్టించిన ఘనుడు పీవీ నరసింహారావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, భారతదేశ ప్రధానమంత్రిగా ఆయన సేవలు శ్లాఘనీయమని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కొనియాడారు. ఆనాడు కేంద్రంలో సంఖ్యా బలం లేకున్నా పూర్తి కాలం ప్రభుత్వాన్ని నడిపిన ఘనత ఆయనకే సొంతమన్నారు. తమ ప్రజా ప్రభుత్వం పీవీ నరసింహారావు స్ఫూర్తితో పనిచేస్తుందన్నారు. ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, బోయ రవికుమార్, బి.గణేష్ కుమార్, రాజేందర్, బోయ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు సేవా కార్యక్రమంలో సర్పంచ్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఉడ్మలగిద్ద గ్రామంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో గ్రామ సర్పంచ్ సత్యమ్మ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా అత్యదిక మెజారిటితో గెలిపించిన గ్రామ ప్రజలకు ,యువతకు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికోసం అన్నిపక్షాలను కలుపుకొని ముందుకెళ్తామని స్థానిక ఎమ్మెల్యే సహకారం తో గ్రామ అభివృద్ధి సాధిస్తామని అన్నారు. అనంతరం ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు సమస్య పరిష్కరించాలని ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తేవడంతో త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాయప్ప,వార్డు సభ్యులు భీమేష్,హన్మంతు, మధు, లక్ష్మి,మరియు సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, సీపీఐఎంఎల్ (మాస్ లైన్)జిల్లా నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు వీరప్ప,సిపియం గ్రామకార్యదర్శి ప్రకాష్, నర్శిములు, వెంకటప్పతో పాటు పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.

## అచ్చంపేట ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన యాదగిరి.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట సబ్ డివిజనల్ ఆర్డిఓ గా యాదగిరి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేస్తున్న ఆయన బదిలీపై అచ్చంపేటకు వచ్చారు ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన మాధవి బదిలీ కావడంతో యాదగిరి ఆ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో యాదగిరి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందించేందుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

## బాలికలు విద్యతోపాటు ఆరోగ్య సంరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి

- తాడూర్ కేజీబీవీ విద్యార్థినులకు పర్యావరణ హిత సానిటరీ కప్స్ పంపిణీ,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** మంగళవారం విద్యార్థినిల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు అమెరికన్ తెలుగు అసోసియేషన్ మరియు మానవతా ఫౌండేషన్ సంయుక్తంగా పర్యావరణ హిత సానిటరీ కప్స్ పంపిణీ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఆడపిల్లలు బాల్యం నుంచి యుక్తవయసులోకి అడుగిడే నుండి ఆడపిల్లల్లో రుతుచక్రం ప్రారంభమవుతుందని, ఆడపిల్లల శరీరంలో పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం, అయితే ఆ మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వాటి గురించి ప్రతి అమ్మాయి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బాలికలకు విద్యతోపాటు ఆరోగ్యం సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యుక్త వయసులో చెడు అలవాట్లకు బానిస కాకుండా, మంచి జీవితానికి బాటలు వేసుకోవాలని, ఈ వయసులో ఆకర్షణలు సహజంగా ఉంటాయని వాటిని అధిగమిస్తేనే జీవితంలో రాణించడం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. బాలికల్లో వచ్చే ఈ మార్పులను సరైన అవగాహనతో ఎదుర్కొనేందుకు నాసా కిట్స్ ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. నాసా కిట్స్‌లో శానిటరీ న్యాప్కిన్లు, సబ్బులు, అవసరమైన వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన సామగ్రి ఉండటం వల్ల, రుతుచక్రం సమయంలో పరిశుభ్రత పాటించడంలో ఆడపిల్లలకు మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. అమ్మాయిలకు పంపిణీ చేస్తున్న నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... అమ్మాయిలు చదువుతోపాటు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉండాలని, ఎలాంటి ఇతర అలవాట్లకు ఆకర్షణలకు లోను కాకుండా విద్యపై ప్రత్యేక దృష్టి వహించాలని సూచించారు. బాలికలకు సరైన అవగాహన కల్పించేందు ముందుకు వచ్చిన ఆట ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించి బాలికలకు ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.



అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు జయంత్ చెల్లా మాట్లాడుతూ సమాజంలో బాలికల ఆరోగ్యం విద్య అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహించడంతోపాటు మెరుగైన సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఎకో శానిటరీ కప్స్ వాడకం ఇబ్బందులు తదితర అంశాలపై బాలికలకు మానవతా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రమ్య సౌజన్య అవగాహన కల్పించారు. విద్యార్థినిలు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి రవి నాయక్, కేజీబీవీ పర్యవేక్షణ అధికారిని శోభారాణి, తాడూరు మండల విద్యాధికారి త్యాగరాజు గౌడ్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయ, ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి శాయిన్ పేట సర్పంచ్ మంజుల సుభాష్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** మహిళలను ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సర్పంచ్ మంజుల సుభాష్ రెడ్డి సూచించారు. మంగళవారం శాయిన్ పేట గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలను పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక సాధికారికత కోసం సంఘాలను బలోపేతం చేసుకుంటూ పొదుపు చేసుకుని తమ జీవితాన్ని సుఖమయం చేసుకుంటూ ఎదగాలని అన్నారు. మహిళలు ఆర్థిక స్వాలాంభన సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మహిళలను పొదుపు సంఘాల్లో భాగస్వాములను చేసి సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. మహిళలను చైతన్య పరుచుతూ వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలన్నారు.

## ఉత్తనూర్ రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవం రైతన్నల సేవలు వెలకట్టలేనివి: సర్పంచ్ రాణెమ్మ




**ఐజ సూర్య న్యూస్ :** రైతు దేశానికి వెన్నెముక అని, ఆరుగాలం శ్రమించి ప్రజల ఆకలి తీరుస్తున్న రైతన్నల రుణం తీర్చుకోలేనిదని ఉత్తనూర్ గ్రామ సర్పంచ్ రాణెమ్మ పేర్కొన్నారు. మంగళవారం అయిజ మండలంలోని ఉత్తనూర్ రైతు వేదికలో 'జాతీయ రైతు దినోత్సవాన్ని' పురస్కరించుకుని రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు, కష్టనష్టాలను ఓర్చి, లాభనష్టాలను లెక్కచేయకుండా నిరంతరం శ్రమిస్తున్న ఏకైక వ్యక్తి రైతు అని కొనియాడారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, ఆధునిక సాగు పద్ధతులను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు, వ్యవసాయ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించి తగిన సలహాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757